**తెలంగాణలో ప్రస్తుత “మొంథా తుఫాను” (2025) వల్ల కురుస్తున్న అధిక వర్షాలకు వివిధ ఉద్యా న పంటలలో పాటించవలసిన సూచనలు**

## పండ్ల తోటలు

### సాధారణ సూచనలు

- కొత్తగా నాటిన మొక్కలును వెదురు కర్రలతో కట్టి గాలికి వంగిపోకుండా ఆధారం కల్పించాలి.
- గాలికి దెబ్బతిన్న కొమ్మలను సీకేచర్ ఉపయోగించి కత్తిరించాలి మరియు కత్తిరించిన చివర్లకు COC లేదా బోర్డో మిశ్రమం పూయాలి.
- సాధ్యమైనంత వరకు వర్షపు నీరును 48 గంటల కంటే ఎక్కువ సమయం చెట్ల చుట్టూ నిలువకుండా చూసుకోవాలి. నిలిచిన నీటిని వెంటనే గండి కొట్టి మురుగు నీరు తోట నుండి బయటకి పోయే వసతి కల్పించాలి.
- చెట్టు చుట్టూ మట్టిని ఎగదోయడం వలన వేరుకుళ్ళు నష్టాన్ని నివారించవచ్చు.
- 1% $KNO_3$ లేదా 2% యూరియా ద్రావణాన్ని 2-3 సార్లు వర్షాలు తగ్గిన తర్వా త పిచికారీ చేయాలి.
- వర్షాలకు నత్రజని ఎరువులు తేలికగా భూమి లోపలి పొరలలోకి పోయి చెట్లకు అందుబాటులో ఉండదు. కాబట్టి వర్షం వెలసిన వెంటనే యూరియా లేదా మల్టీ కె 10 గ్రా/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. నత్రజనిని యూరియా రూపంలో కాకుండా అమ్మో నియా రూపంలో అందిస్తే ఎక్కు వ నష్టం ఉండదు.
- మచ్చ తెగులు నివారణ కోసం తెగులు ఆశించిన కొమ్మలను, ఆకులను కార్బన్డజిమ్ 2 గ్రా/ లీ. పది రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.
- ఎండు తెగులు ఆశించిన మొక్కలకు కార్బెన్డజిం లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి మూడు సార్లు పదిరోజుల వ్యవధిలో మొదలుచుట్టూ నేల తడిచేటట్లు పోయాలి.
- అధిక వర్షాలకు మామిడిలో ఆకుజల్లెడ గూడు పురుగు ఉదృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి మొదటిగా ఈ పురుగు గూడులను వెదురుకర్రలతో దులిపి తదుపరి లాంబ్డాసైహలోత్రిన్ 2 మి. లీ. లీటరు నీటిలోకలిపి వర్షాలు తగ్గిన తర్వాత పిచికారీ చేయాలి.
- 48 గంటల లోపు నీరు తీయలేని పక్షం లో కాలిషియం హైడ్రాక్సైడ్ $Ca(OH)_2$, హైడ్రోజన్ పెరాక్సైడ్ ($H_2O_2$), మెగ్నిషీయం పెరాక్సైడ్ ($MgO_2$)వంటి రసాయన ఎరువులు 5గ్రా. ఒక చదరపు మీటరుకు (50 కే. జీ / హె) వేసినట్లైతే ముంపునకు గురైన మొక్కలు త్వరగా కోలుకోగలుగుతాయి.

### వర్షానంతరం తీసుకోవలసిన జాగ్రత్తలు

- వానా కాలం లో వచ్చే నారు కుళ్ళు , వేరు కుళ్ళు సమస్యలను నివారించటానికి వర్షం వెలిసిన వెంటనే కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రా లేదా డైథాన్ M - 45 2గ్రా/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- వర్షాలకు నత్రజని ఎరువులు తేలికగా భూమిలోపలి పొరలలోకి పోయి మొక్కకు అందు బాటులో ఉండదు. కాబట్టి వర్షం వెలసిన వెంటనే యూరియా లేదా మల్టీ కె 10 గ్రా

లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. నత్రజనిని యూరియా రూపం లో కాకుండా అమ్మోనియా రూపంలో అందిస్తే ఎక్కువ నష్టం ఉండదు.

**మామిడి**

- వరిగిన కొమ్మలను కత్తిరించి, పైభాగాన బోర్డో పేస్ట్ లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ ను పూతగా పూయాలి.
- ఒరిగిన / పడిపోయిన చిన్న చెట్లను లేపి మట్టిని ఎగదోయాలి.
- చెట్టు కు 500గ్రా, యూరియా, 417గ్రా. మ్యూరేట్ ఆఫ్ పోటాష్ (MOP) మరియు 25కిలోల పశువుల ఎరువును వేయాలి.

**రేగు**

- తోటలలో నిలువ ఉన్న నీటని బయటకు తీసివేయాలి.
- గొంగళి పురుగుల నివారణకు కివనాల్ ఫాస్ 2మి.లీ /లీ లేదా క్లోరోపిరిఫోస్ 2.5మి.లీ /లీ చొప్పున పిచికారీ చేయాలి.
- బూడిద తెగులు నివారణకు డైనోకాప్ 1మి.లీ /లీ లేదా ట్రైడిమెఫాన్ 1మీ.లీ /లీ 20 రోజులు వ్యవధి లో రెండు సార్లు పిచికారీ చేయాలి.

**దానిమ్మ**

1. తోటలలో నిలువ ఉన్న నీటని బయటకు తీసివేయాలి.
2. మొదళ్ళు వద్ద మట్టిని తిరగవేయాలి.
3. చెట్టు మొదళ్ళును కాపర్ ఆక్సీ క్లరైడ్ 3గ్రా. /లీ నీటికి కలిపిన ద్రావణంతో తడిపి వేర్లు తెగుళ్లకు గురి కాకుండా చూడాలి.
4. బాక్టీరియా తెగుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీ క్లరైడ్ 30గ్రా. /10 లీటరు నీటికి మరియు సెపోటసైకిన్ 2.5గ్రా. / 10 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
5. ఎండిపోయిన మరియు తెగుళ్ళు సోకిన కొమ్మలను కత్తిరించి నాశనం చేయాలి. బాక్టీరియా తెగుళ్ళు ఉధృతిని తగ్గించేందుకు, కత్తిరించిన భాగాలకు బోర్డో పేస్టను పూయాలి.

**నేరేడు**

1. అధిక నీటిని తీసివేసి, గొర్రుతో దున్నిన తర్వాత, తేలికగా చెట్టుకు చుట్టూ త్రవ్వి పాదులు తయారు చేసుకోవాలి.
2. చెట్టు మొదళ్ళును కాపర్ ఆక్సీ క్లరైడ్ 3గ్రా. /లీ నీటికి కలిపిన ద్రావణంతో తడిపి వేర్లు తెగుళ్లకు గురి కాకుండా చూడాలి.

**వాక్కా య**

1. అధిక వర్షాల కారణంగా పొలంలో నీరు నిలవడం వేర్లకు హానికరం, నీరు సులభంగా బయటకు వెళ్లేలా చూడాలి

2. నీరు ఎక్కువ కాలం నిలబడితే, లోపలి పొరలో ఉండే లవణాలు పై పొరలోకి వచ్చి నేల స్వభావం మారుతుంది దీని వలన చెట్ల వేర్లు మాడి పోయే ప్రమాదం ఉంది.

**నిమ్మ**

- ✓ తోటలలో నిలిచిన నీటిని తీసివేసి, పళ్ళాలలో తిరగవేసి వేరు వ్యవస్థకు ఎండ తగిలేలా చేయాలి.
- ✓ పడిపోయిన చెట్లను యధాస్థితికి తెచ్చి, ఊతమిచ్చి కట్టాలి. బయటకు వచ్చిన వేళ్ళపై మట్టిని కప్పి గట్టిగ అదమాలి.
- ✓ విరిగిన కొమ్మలను కత్తిరించి, పైభాగాన బోర్డో మిశ్రమం పోయాలి.
- ✓ 8సం.లు పైబడి. కాపునిస్తున్న తోటలలో చెట్టుకు 500గ్రా. యూరియా మరియు 750గ్రా. MOP ను వేసుకోవాలి.
- ✓ బెంజైల్ అడినైన్ @ 50 PPM పిచికారీ చేయాలి (తద్వారా పత్ర రంధ్రాలు తెరచుకొని, భాష్పోత్సేకం అధికమయి నేలలోని అధిక తేమను నివారించుకోవచ్చు.

**కూరగాయలు:**

**టమాట, వంకాయ, ఉల్లి, మిరప, బెండ, తీగ జాతి కూరగాయలలో తీసుకోవలసిన చర్య లు**

- ✓ పొలంలో నిలిచిన నీటిని తీసివేయాలి
- ✓ పంట మీద 13-0-45 @ 5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి
- ✓ మొక్క లకు మట్టిని ఎగదోయాలి
- ✓ నిటారుగా పెరిగే మొక్క లకు ఊతమివ్వాలి
- ✓ 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు యూరియా ద్రావణం @ 10 గ్రా / లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి
- ✓ చనిపోయిన మొక్కలను తీసివేసి ఆ ప్రదేశంలో మల్లి విత్తుట లేదా నారు నాటుట చేపట్టాలి
- ✓ కలుపు నివారణకు అంతర కృషి చర్యలు చేపట్టాలి
- ✓ 19-19-19 @ 5గ్రా లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి తరువాత సూక్ష్మపోషక మిశ్రమం @ 2.5 గ్రా లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి
- ✓ మిరపలో 10 గ్రా యూరియా + 10 గ్రా చక్కర ఒక లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్య వధితో రెండు సార్లు పిచికారీ చేయాలి
- ✓ మొక్క లు ఎక్కు వ కాలం నీటిలో మునిగినట్లైతే మెగ్ని షియం సల్ఫే ట్ 5 గ్రా లీటరు నీటికి చొప్పు న కలిపి పిచికారీ చేయాలి
- ✓ ఇనుము ధాతువు లోపం కనిపించినట్లైతే 50 గ్రా అన్న భేది + 10 గ్రా నిమ్మ ఉప్పు 10 లీటర్ల నీటికి చొప్పు న కలిపి పంట పై పిచికారీ చేయాలి

- ✓ ఆకు మచ్చ, బూడిద మరియు బూజు తెగుళ్ల నివారణకు కార్బన్డజిమ్ + మాంకోజెబ్ 2.5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి
- ✓ కాయ తొలుచు పురుగుల నివారణ కోసం నోవాల్యూ రాన్ 0.75 ml లీటరు నీటికి చొప్పున లేదా థయోధికార్బ 1 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి
- ✓ బాక్టీరియా ఆకు మచ్చ తెగులు మరియు కోనోఫోరా ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రా + ప్లాంటమైసిన్ 1 గ్రా 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి
- ✓ కాయ కుళ్ళు, పక్షి కన్ను తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1 ml లీటరు నీటికి లేదా డైఫెంకోనజోల్ 0.5 ml లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి
- ✓ తోటల్లో కలుపు మొక్క లను పద్ధతిగా నాశనం చేయడం ద్వా రా పురుగుల సంఖ్యను తగ్గించవచ్చు.

**పూల పంటలు**

**బంతి :**

- నారు కుళ్ళు తెగులు రాకుండా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా/లీ (లేదా) కార్బెండజిమ్ – 2 గ్రా/లీటర్ లేదా క్యాప్టాన్ @ 2గ్రా / లీటర్ నీటికి కలిపి మొక్క మొదలులో పోయాలి.
- వేరు కుళ్లు తెగులు రాకుండా కార్బెండజిమ్ @ 2 గ్రా/లీ నీరు (లేదా) మాంకోజెబ్ - @ 2 గ్రా/ లీటర్ నీటికి కలిపి మొక్క మొదలులో పోయాలి.
- ఆకుమచ్చ తెగులు రాకుండా క్లోరోథలోనిల్ @2గ్రా/లీ నీరు (లేదా) కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా/లీ (లేదా) థియోఫనేట్ మిథైల్ @1.5 గ్రా/ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**చామంతి :**

- వేరు కుళ్లు తెగులు రాకుండా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా/లీ (లేదా) కార్బెండజిమ్ – 2 గ్రా/లీటర్ లేదా క్యాప్టాన్ @ 2గ్రా లీటర్ నీటికి కలిపి మొక్క మొదలులో పోయాలి.
- సెప్టోరియా ఆకు మచ్చ తెగులు రాకుండా కార్బెండజిమ్ – 2 గ్రా/లీటర్ లేదా Thiophenate methyl 1.5 గ్రా/ లీటర్ నీటికి కలిపి, 3-4 సార్లు 15 రోజుల వ్య వధిలో పిచికారీ చేయాలి

**లిల్లి :**

- దెబ్బ తిన్న మొక్కలను తిరిగి నాటడం అదే విధంగా N (యూరియా) 36 kg/ac ఎరువును పై పాట్లు గా వేయాలి.
- అదనపు నీటి ఒత్తిడిని తగ్గించడానికి 50-100 ppm సాలిసిలిక్ యాసిడ్ (Salicylic Acid) ఫోలియర్ స్ప్రే అందించాలి. రెమ్మ తెగులు నివారణకు కార్బెండజిమ్ @ 2 గ్రా/లీటర్ నీటితో కలిపి పిచికారీ చేయాలి

**ట్యూ బెరోస్ బ్లోస్సో మ్ మిడ్జ్ నిర్వ హణ:**

- పంట పరిశుభ్రత అత్యంత ముఖ్యమైనది.
- మొక్క పురుగు సోకిన మొగ్గలు అన్నీ తొలగించి నాశనం చేయాలి.

- పూర్తిగా నాశనం చేయడానికి సోకిన పూల మొగ్గలను కాల్చి వేయాలి .
- హెక్టారుకు 100 పసుపు స్టిక్కీ ట్రాప్‌లను అమర్చాలి.
- సాయంత్రం వేళల్లో 5 ml / లీటర్ చొప్పున NSKE వేప గింజల కషయంతో నేలను తడపాలి
- మొక్క రెండు వరుసల మధ్య క్లోర్‌పైరిఫాస్ 20 EC @ 2 ml/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి
- రసాయన మందులను పిచికారి చేసేటప్పు డు నీటి తడులను ఇవ్వ రాదు.
- లార్వా మట్టిలోకి ప్రవేశించకుండా మరియు ప్యూ పా ను నిరోధించడానికి బెడ్‌లపై మరియు వరుసల మధ్య నల్లటి పాలిథిన్ మల్చ్ ను వేయాలి.

**మల్లె :**

- ఆకు ముడత తెగులు నివారణకు మాంకోజెబ్ -@ 2గ్రా/లీ లేదా కార్బెండజిమ్ 1.5గ్రా/లీటర్ నీటితో కలిపి పిచికారీ చేయాలి.
- వేరు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ @3g/l లేదా ట్రిఫ్లోక్సిస్ట్రోబిన్+ట్యూబ్‌కోనజోల్ @0.75 గ్రా లేదా డైఫెన్‌కోనజోల్@ 0.5 గ్రా/లీ. నీటితో కలిపి మొక్క మొదలల్లో మిశ్రమాన్ని పోయాలి.

**గులాబీ:**

వేరు కుళ్ళు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ @ 3g/l (లేదా) ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్+ట్యూబ్ కోనజోల్ @ 0.75 గ్రా/లీ, మొగ్గ తెగులు (లేదా) పూలు తెగులు - కార్బెండజిమ్ తో పిచికారీ - 2గ్రా/లీ నీరు (లేదా) థియోఫనేట్ మిథైల్ @ 1 మి.లీ/లీ లేదా అజోక్సిస్ట్రోబిన్ + టిబెకోనజోల్ 1 మి.లీ./లీ. చనిపోయిన మరియు చీడపీడల కొమ్మలను తీసివేయాలి మరియు కాపర్ ఆక్సీ క్లోరైడ్ పేస్ట్ (COC Paste) ని పూయలి.

**అన్ని పూల తోటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు:**

- పొలంలో అదనముగా ఉన్న నీటిని తొలగించాలి
- రసం పీల్చే పురుగుల నివారణకు 15 రోజుల వ్యవధిలో 5 మి.లీ/లీటరు వేపనూనె లేదా ఇమిడాక్లోప్రైడ్ @0.4 మి.లీ/లీటర్ నీటికి హెలికోవర్పా మరియు స్పో డోప్టెరా లార్వా కోసం స్పి నోసాడ్ @ 0.3 గ్రా/లీ లేదా లార్వి న్ @ 1 గ్రా/లీతో పిచికారీ చేయాలి
- మొక్క కు ఊత ని అందించాలి
- పంటపై భారాన్ని తగ్గించడానికి దెబ్బ తిన్న పువ్వు లను తొలగించాలి.
- 19;19;19; NPK @ 5 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచ్చి కారి చేయాలి.

## ఔషధ మరియు సుగంధ పంటలు

### 1. కలబంద

1. వరద ఉద్రుత్తుని తట్టుకోగల పంట (హార్డీ పంట), కావున తక్కువ నష్టం వాటిల్లుతుంది
2. తుఫానుకి ముందు కోత పనులు ఉంటే వాయిదా వేయాలి.
3. డ్రైనేజీని అందించడం ద్వారా నీటి ఎద్దడిని నివారించండి
4. Ridge and Furrows పై మొక్కలను పెంచండి

**2. అశ్వ గంధ**

1. వీలైనంత త్వరగా అదనపు నీటిని తీసివేయండి
2. యూరియా 2% ద్రావణాన్ని 2- 3 సార్లు పిచికారీ చేయండి.
3. విత్తనపు కుళ్ళు, మొక్క మరియు ఆకు ఎండు తెగులు రాకుండా ఉండేందుకు 3g కాప్టాన్ లేదా మాంకోజెబ్ తో విత్తన శుద్ధి చేయాలి.
4. ముప్పై రోజుల వయసులో లీటర్ నీటికి 3g మాంకోజెబ్ కలిపి పిచికారి చేయాలి. తెగులు నివారణ కాకపోతే 7-10 రోజుల తరువాత మరొకసారి పిచికారి చేయాలి
5. ఎండబెట్టడం ఫ్రేమ్‌లు/కాంక్రీట్ ఫ్లోర్, డ్రైయింగ్ ఓవెన్‌లు/గదులు, సోలార్ డ్రైయర్‌లు, వాక్యూమ్ డ్రైయింగ్, ఓపెన్ ఎయిర్ మొదలైన వాటిపై వర్లను వెంటనే ప్రాసెసింగ్ కోసం ఆరబెట్టండి.
6. కుళ్ళి న మరియు బూజు పట్టిన వేర్లను గ్రేడ్ చేసి వేరు చేయండి.
7. ఎండిన వేర్లను సురక్షితమైన క్రిమిసంహారకాలతో గోనె సంచులలో ప్యాక్ చేయండి బాగా వెంటిలేషన్ గదులలో వేర్లను నిల్వ చేయండి
8. ఉత్పత్తులను వీలైనంత త్వరగా మార్కెట్ చేయండి.
9. మొక్క బలహీనంగా మారి రంగు మారినప్పుడు వేపనూనె పిచికారీ చేయాలి

**3. తులసి**

1. తుఫానుకి ముందు మరియు తరువాత పొలంలో నీరు తొలగించాలి.
2. మొక్కల చుట్టూ మట్టి తిప్పడం ద్వారా గాలి ప్రసరణ మెరుగుపరచాలి.
3. శిలీంద్ర వ్యాధుల నివారణకు బయో నియంత్రణ (ట్రైకోడెర్మా, ప్స్యూడోమోనాస్ మొదలైనవి) ఉపయోగించాలి.
4. తుఫానుకు తర్వాత తేలికపాటి సేంద్రియ ఎరువులు లేదా ఫోలియర్ స్ప్రే ఇవ్వాలి.
5. పంటల నాటడం/విత్తే షెడ్యూల్‌ను తదనుగుణంగా సర్దుబాటు చేయండి.

**పరిశోధనా సంచాలకులు**

**శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యా న విశ్వవిద్యాలయం**